## చేనేత కార్మికుల రుణమాఫీకి ప్రతిపాదనలు

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జూలై 28 ప్రభాతవార్త:** జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. 2017 ఏప్రిల్ నుండి మార్చి 2024 మధ్య కాలములో చేనేత రుణాలు తీసుకున్న 252 కార్మికులకు సంబంధించిన రుణాలు రూ. 2,04,32,800లను మాఫీ చేసేందుకు కమిటి ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇదే కాలంలో చేనేత రుణాలు పొంది మొత్తం రుణం తిరిగి చెల్లించిన 86మంది కార్మికులకు సైతంరూ.49,67,800లు రుణ మాఫీ చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించారు. ఏప్రిల్1, 2017 నుండి మార్చి2024 మధ్య కాలంలో చేనేత రుణాలు తీసుకొని తిరిగి చెల్లించిన కార్మికులు ఇంకా ఎవరైనా ఉంటేవారికి సైతం వారు తీసుకున్న రుణానికి అనుగుణంగా రూ. ఒక లక్ష వరకు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, రుణా లు తీసుకొని బ్యాంకులకుపూర్తిగా చెల్లించిన వారి వివరాలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఎడి హ్యాండ్లూమ్ గోవిందయ్యను ఆదేశించారు. ఈ సమావేశంలో చేనేత శాఖ డిడి.పద్మ,ఎడి గోవిందయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ కుమార్, డిప్యూటీ ఎల్‌డియం సాయికుమార్, కో ఆపరేటివ్‌శాఖ నుంచి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల రుణమాఫీ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్ని తనిఖీ చేయాలి
- జిల్లా అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, జూలై28 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారాఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేయాలి అందరు ప్రత్యేక అధికారులు జిల్లాలో తమకు కేటాయించిన మండల పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్ని తనిఖీ చేసి అక్కడ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో పరిశుభ్రత ఉండేలా డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.నీటి ట్యాంకుల శుభ్రతకు సంబంధించి ట్యాంకుల వద్ద రిజిస్టర్లు మైంటైన్ చేయాలని సూచించారు.ఇక అన్ని మండల తహసిల్దార్లు భూభారతి రెవెన్యూ సదస్సుల అప్లికేషన్లను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లాఅధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం నుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీటి విడుదల

◆ జూరాల లక్షా34వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
◆ 12 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 28, ప్రభాతవార్త:** జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు భారీ వరద వచ్చి చేరుతున్నది. కర్ణాటకలోకి ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి.12 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడంతో జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతున్నది. జలాశయానికి 1,34,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం9.657 టీఎంసీలు కాగాప్రస్తుతం జూరాలలో 4.400టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్‌కు 27,775క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 1,20,504క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిఫ్టు -2కు 750 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్‌కు 315 క్యూసెక్కులు,నెట్టెంపాడుకు 750,ఆర్డీఎస్ కెనాల్‌కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 550 క్యూసెక్కులు, కుడి కాలువకు 500క్యూసెక్కులు, సమాంతర కాలువకు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,51,122 క్యూసెక్కుల అవుట్ ఫ్లోనమోదయింది.

### 202 టీఎంసీలకు శ్రీశైలం డ్యాం

– మూడు గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల

శ్రీశైలం జలాశయానికి వరద పెరిగింది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాం జలకళను సంతరించుకున్నది. దీంతో ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తి దిగువకు నీటినివిడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 29,540క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 98,580క్యూసెక్కులు, సుంకేసులనుంచి 94,445క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది.డ్యాంనుంచి 2,22,565క్యూసెక్కులుదిగువకు విడుదలవుతున్నాయి.డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకుగానూ 882.50 అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 202.0439టీఎంసీలకు చేరింది.పవర్‌హౌజ్‌కు 66411క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

# నో టెండర్..

◆ మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 'చేతి'వాటం
◆ టెండర్ లేకుండానే స్విమ్మింగ్ పూల్ అప్పగింత
◆ సర్కారు ఖజానాకు గండి ..
◆ గతంలోనూ ఇదే తంతు..ఇకపై ప్రజా పాలన వంతు
◆ రూ.10 లక్షల వరకు టెండర్ పలికే అవకాశం ఉన్నా..
తక్కువకే కేటాయింపు

**(అయినవాళ్లకు అప్పజెప్పడమే..)**

**మహబుబ్‌నగర్ బ్యూరో జూలై28 ప్రభాతవార్త:** మహబూబ్నగర్ మున్సిపాలిటీలో పలు టెండర్లలో మతలబు జరుగుతోంది. కొన్ని పనులకు టెండర్ వేయకుండానే తమకు అనుకూలంగా ఉన్నవారికి కట్టబెడుతూ సర్కారు ఆదాయానికి గండి కొడుతున్నారు. టెండర్ వేస్తే డబ్బులు ఎక్కువగా పలికే అవకాశం ఉన్నా కూడాలో లోపలే టెండర్ ప్రక్రియ కొనసాగకుండా అయిన వాళ్లకు ఇచ్చేస్తున్నారు.ఎవరి మెప్పుకోసం ఈతతంగం. ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ పంతం. గత ప్రభుత్వంలోనూ రూ.రెండు మూడు లక్షలకే కేటాయించడం గమనార్హం. ప్రజాపాలనలోనూ మార్పు జరుగుతుందని ఆశించిన ప్రజలకు, టెండర్‌దారులకు, ఆశావహులకు చివరకు నిరాశే మిగిలింది. ఈసారి పాత పద్ధతిలోనే తమకు అనుకున్న వారికే తక్కువ డబ్బులకే స్విమ్మింగ్ పూల్ కేటాయించడం కొసమెరుపు.

మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్లోని స్విమ్మింగ్ పూల్ విషయంలోను ఇదే జరిగింది. టెండర్ వేయకుండానే రెండోసారి పాత వారికే అప్ప చెప్పడంతో ఆదానికి గండిపడటమే కాకుండా కనీసం స్విమ్మింగ్ పూల్ నిర్వహణకుకూడా ఇబ్బందిగా మారడం గమనార్హం. మహబూబ్‌నగర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్ నిర్వహణ ఏడాదికి సంబంధించి గతంలో టెండర్ ప్రక్రియ కొనసాగించి టెండర్ దక్కించుకున్న వారికి కేటాయించేవారు. అయితే గత రెండేళ్లుగా పట్టణానికి చెందిన ఓ మైనార్టీ నేతకే టెండర్ నిర్వహించకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహణ అప్పగిస్తూ వచ్చారు.

**లక్షల్లో ఆదాయం గండి..**

టెండర్ ప్రక్రియ కొనసాగిస్తే ఏటా రూ. 8 నుంచి 10 లక్షల స్విమ్మింగ్ పూల్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. అయినా కూడా మనోడే కదా అనీ తమకు అనుకూలంగా ఉన్న వారికే స్విమ్మింగ్ పూల్ కేటాయించడంతో సర్కారు ఆదాయానికి గండిపడుతున్నది. టెండర్ల ప్రక్రియలో అధికారులు లేదా ఉద్యోగులు, స్థానిక అధికార పార్టీ నాయకులు సైతం తమకు నచ్చిన వ్యక్తులకు ఏ సంస్థకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల అండదండలతోనే టెండర్ లేకుండానే స్విమ్మింగ్ పూల్ దక్కించుకున్నారు. టెండర్ల ప్రక్రియల పాల దశగా లేకపోవడంతో అవినీతికి అక్రమాలకు ఆస్కారం ఏర్పడినట్లయింది. గత ప్రభుత్వంలోనూ టెండర్ లేకుండానే స్విమ్మింగ్ పూల్ నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పారు. టెండర్ వేస్తే ఏడాదికిగానూ రూ.10లక్షల వరకు ఆదాయం వచ్చేది. ఇలా ప్రతి ఏటా అధికార పార్టీ నేతలు తమకు అనుకూలంగా ఉన్నవారికి టెండర్ లేకుండానే తక్కువ డబ్బులకు నామమాత్రంగా కట్టబెడుతున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కూడా టెండర్ లేకుండా స్విమ్మింగ్ పూల్ కేవలం రూ.3.50లక్షలకు అప్పజెప్పడంతో ఆదాయానికి పెద్ద మొత్తంలో కోత పడింది. అంతేకాక మహబూబ్‌నగర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ డీప్ ఎక్కువగా ఉన్నది. ఈక్రమంలో ఐదుగురు నిర్వాహకులు నిరంతరంగా అందుబాటులో ఉండాలి. ఇద్దరు కోచ్‌లు, ముగ్గురు లైఫ్ గార్డులు ఉండాల్సి ఉన్నది. కానీ అలాకాకుండా ఏదో ఒకరిద్దరిని నియమించి చేతులు దులుపుకొంటున్నారు. టెండర్ ప్రక్రియ కొనసాగితే సర్కారుకు ఆదాయం రావడమే కాకుండా నిర్వహణకు సైతం డబ్బులకు ఇబ్బంది ఉండదని అధికారులు కోరుతున్నారు.





# వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

- యూరియా కొరత రానీయొద్దు
- సమీక్షలో కలెక్టర్ విజయేంద్ర బోయి
- ప్రజావాణికి 144 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 28,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 144 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, మండలంలోని పి.హెచ్.సి.,హెల్త్ సబ్ సెంటర్ లు సందర్శించి ఏమైనా సమస్యలుగాని, లోపాలు ఉంటే గుర్తించాలని, తీసుకున్న చర్యల నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సూచనలు చేశారు. మహమ్మదాబాద్ పి.హెచ్.సి.లో షార్ట్ సర్క్యూట్‌పై సందర్శించి సమస్య పరిష్కరించాలని పంచాయతీ రాజ్ ఈఈ,డి.ఎం.హెచ్. ఓ లను ఆదేశించారు.మండలంలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేసినట్లు,వర్షాలు,వరదలు వలన విపత్తు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండలంలో యూరియా, ఎరువులు స్టాక్,రైతులకు సరఫరా సమీక్షించాలని సూచించారు. అన్ని పి.హెచ్.సి.లలో లేబర్ రూంలు పనిచేసేలా వినియోగంలోకి తీసుకు రావాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. మహబూబ్‌నగర్‌లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలోని ఎస్.సి.డి.డి.బాలికల వసతి గృహం,బి.సి.బాలికల వసతి గృహం లో వాటర్ సమస్య, లీకేజి ఇతర సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరించాలని బి.సి.అభివృద్ధి అధికారిణి, ఎస్.సి.అభివృద్ధి అధికారిణి లను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాల వలన వరద నీరుపొంగి ప్రవహించే కాజ్ వేలను గుర్తించి వేరే దారి ద్వారా ట్రాఫిక్ మళ్ళించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలు అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలలు,ఆసుపత్రులు శిధిల భవనాలలో నిర్వహించ వద్దని సూచించారు ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలు గుర్తించాలని ,జి.పి.ప్రత్యేక అధికారులు వారంలో రెండు సార్లు గ్రామాన్ని సందర్శించాలని సూచించారు. గతంలో వర్షా రోడ్డు దెబ్బ తింటే వెంటనే తగు రిపేర్ చేపట్టాలన్నారు. పి.ఎం. ఏ.వై కింద గ్రామీన్ సర్వే ఆఫ్‌లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా అప్లోడ్ చేసేలా ఎం.పి.డి.ఓ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డిఆర్.డి.ఓ నర్సింహులు మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 39లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా,ఇందులో 29 లక్షల మొక్కలు నాటుటకు27 లక్షల గుంతలు పూర్తిచేసి 21 లక్షల మొక్కలు నాటినట్లు, గుంతలు ఈ నెలాఖరులోగా పూర్తి చేసి ఆగస్టు మొదటివారం లోగా 8 లక్షల మొక్కలు నాటాలని సూచించారు . 10 లక్షల మొక్కలలో ఇంటింటికీ పంపిణీ నిమిత్తం 8 లక్షల పంపిణీ చేసినట్లు, మిగతా మొక్కలు కూడా పంపిణీ చేయాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ కింద మొబైల్ ఆప్ లో ఫీడ్ బ్యాక్ ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని అన్నారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి,ఆర్.డి. ఓ నవీన్,జడ్.పి.సి. ఈ. ఓ వెంకట రెడ్డి పాల్గొన్నారు.



గ్రామ సభకు హాజరైన అధికారులు (ఫైల్)

# కథ కంచికేనా...?

- తూతూ మంత్రంగా గ్రామసభ
- నిద్రవస్థలో మండల అధికారులు
- ఉన్నత అధికారుల చొరవ జరిగేనా..

**వంగూరు, జూలై 28 ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేయాల్సిన అధికారులు కిందిస్థాయి సిబ్బందితో ప్రభుత్వ నిదులను దోపిడీకి పాల్పడుతూ గ్రామాల అభివృద్ధి కుంటూ పడేలా చేస్తున్న గ్రామస్థాయి అధికారులపైప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న సిబ్బంది, సిబ్బందేతరులపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంలో అంతర్యమేమిటని గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇందుకు విరుద్ధంగా వంగూరు మండలం కోనేటిపుర్ గ్రామంలో జరుగుతున్న విషయం విధితమే. ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించిన సదరు వ్యక్తులపై విచారణ జరిపించేందుకు గత నాలుగు రోజుల క్రితం ఎంపీఓ రమేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి చేతులు దులుపుకున్నారే తప్ప చేసేదేమీ లేదని నిరూపించుకున్నారు. గ్రామ సభలో ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టిందనడానికి నిలువెత్తు నిదర్శనాలు కనిపించినప్పటికీ గ్రామపంచాయతీ కార్యాలయంలోఎలాంటి రికార్డు లేకపోయినా గ్రామ పంచాయతీలోనిర్వహిస్తున్న గ్రామసభకు పంచాయతీ కార్యదర్శి హాజరుకాకపోయినా,వారిపై ఎలాంటి ఎలాంటి చర్యలు –మిగతా4లో..

## వినతి స్వీకరించి..

- ఎస్పీ కార్యాలయ ప్రజావాణికి 13 ఫిర్యాదులు
- పోలీసులు ప్రజలకు మరింత చేరువ కావాలి : ఎస్పీ డి. జానకి




వృద్ధురాలి వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై28, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రజాఫిర్యాదులు స్వీకరణ కొనసాగుతున్నది. సోమవారం ఓ వృద్ధ మహిళ మెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉండటాన్ని గమనించిన జిల్లా ఎస్పీ డి.జానకి తనే ఆఫీస్ కిందికి వచ్చి ఆమెను వ్యక్తిగతంగా కలుసుకుని,ఆమె ఫిర్యాదును స్వీకరించి, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి చర్యలు తీసుకున్నారు. సోమవారం మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయి. ప్రతి ఫిర్యాదును సవివరంగాపరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు సేవలుప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రజల పట్ల మానవీయంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను తీవ్రంగా తీసుకుని తక్షణన్యాయం అందించడమే మాలక్ష్యం,"అని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదు ఆన్‌లైన్‌లో నమోదు చేయబడుతూ, పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, గ్రీవెన్స్ డే వేదిక ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కార మార్గంగా నిలుస్తోందని ఎస్పీ పేర్కొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

◆ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం
◆ గత పది సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదు
◆ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, జూలై 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం అచ్చంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పంపిణీ చేశారు. గతంలో కేసీఆర్‌కు అధికారం అప్పగిస్తే బతుకులు బాగుపడతాయని, భావించి 2 గెలిపించిండ్రు, ఈ రెండు సార్లు అధికారంలో ఉన్న కేసీఆర్, ఆయన హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్నవారు కట్టు కథలతో కాలయాపన చేశారు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. ఎన్నికలకు ముందు వారికున్న ఆస్తులు అమాంతం పెంచుకున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుందని, రైతులందరికీ రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు బీమా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధవి,మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, సివిల్ సప్లై శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు రేషన్ కార్డుల లబ్ధిదారులు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తెలకపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం వంగూరు మండలం ఉల్పర గ్రామానికి చెందిన గున్నమోని శ్రీను (45) తన ద్విచక్ర వాహనం నంబర్ టీఎస్ 31ఏ 3597 పై సోమవారం ఉల్పర గ్రామం నుండి అదే గ్రామానికి చెందిన వెల్జాల మల్లయ్యతో కలిసి తెలకపల్లి మండలం కారువంగా గ్రామానికి వెళ్లారని వెల్జాల మల్లయ్యను కారువంగా గ్రామంలో ఉంచి తిరుగు ప్రయాణంలో గున్న మోని శ్రీను కారువంగా గ్రామం నుండి తన ద్విచక్ర వాహనంపై ఉల్పర గ్రామానికి వస్తుండగా కారువంగా గ్రామ సమీపంలోని మాధవరెడ్డి వ్యవసాయ పొలం దగ్గర ఉన్న ఎడ్లబండికి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య గున్నమోని భారతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.నరేష్ తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**వెల్దండ, జూలై 28 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనీ ఆకృతి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మండల బిజెపి కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తల్లోజు ఆచారి హాజరై మాట్లాడుతూస్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచించేందుకు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను దేశ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాలూకా ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, నరసింహ, జంగయ్యయాదవ్, కృష్ణారెడ్డి, బాలస్వామి, చక్రవర్తిగౌడ్, శ్రీనివాసాచారి, మోహన్ రెడ్డి, దేవేందర్, రామస్వామి,శ్రీశైలం,విష్ణుగౌడ్,సత్యనారాయణ, రాములు, రవి కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై


ఎస్ఐ నరేందర్

**ఆత్మకూర్ జూలై 28, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వాకిటి నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎస్సై సోమవారం రోజు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు సమాజంలో విస్తృతంగా కలియ తిరుగుతూ ప్రజలను మోసం చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నారని తద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్లకు ఎలాంటి ఓటీపీలు వచ్చినా సమాధానం చెప్పకూడదని ఒకవేళ సైబర్ నేరగాళ్లు తమను మోసం చేసేందుకు ప్రయత్నించిన పక్షంలో తక్షణమే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని ఆయన సూచించారు. పలువురు సైబర్ నేరగాళ్లు గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు ఫోన్ల ద్వారా సందేశాలు పంపిస్తూ అనేక రకాలుగా మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తారని ఈ విషయంపై అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా సైబర్ నేరాల పట్ల కళాశాలకు చెందిన విద్యార్థులు యువకులు, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేంద్రతో పాటుగా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన


విద్యార్థి ఇంటికి వెళ్ళిన స్పెషలాఫీసర్

**మల్దకల్ జూలై 28, ప్రభాతవార్త:** మల్దకల్ మండల కేంద్రము లో నేడు ఆపరేషన్ ముస్కాన్ బృం దం ఆకస్మిక పర్యటన చేసి బడికి రాని బడి బయట పిల్లలను తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వినోద్ కుమార్, అంజనేయులు ,వైష్ణవి ,కార్తీక్ ,రేణుక ,తిమ్మప్పల ఇండ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్ గారు, ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు ఎస్ఐ కేశవరావు గారు, లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ ,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి రవి, కానిస్టేబుల్ రాజు ,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ సరాగిణి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ,జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే పర్ణికరెడ్డి


బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**కోయిలకొండ, జూలై 28 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలంలోని కొత్లాబాదు గ్రామంలో శనివా రం రాత్రి చిరుత దాడిలో గాయపడి మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధి తులను సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి పరామర్శించా రు. చిరుత పులిదాడి చేసిన సంఘటన గురించి బాధితులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గొర్రెల మంద దగ్గర రాత్రి వేళల్లో జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే బాధితులకు సూచించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్ గౌడ్, కొత్లాబాద్ మాజీ ఎంపిటిసి సత్య య్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, మాజీ ఎంపిటిసి మహేందర్ నాయక్, రామునాయ క్, రామస్వామి, సాయి, రహేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ సెంటర్లలోనే బస్సులను ఆపాలి


వనపర్తి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

**వీపనగండ్ల జూలై 28, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలో 40 సం"లు పైగా బస్టాండు ఉన్నది. కాలక్రమేనా ప్రభుత్వ సహకారంతో పైన గవర్నమెంట్ స్థలంలో 400 మీటర్ల దూరంలో కొత్త బస్టాండు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఎప్పటిలాగే పాత బస్టాండ్‌గా కొనసాగుతూ ఉంది. అలాంటి బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు. ఎందుకంటే ఈ మధ్యన కొంతమంది వ్యక్తులు రోడ్డు విస్తరణతో పోయిన వాటర్ ట్యాంక్‌లో మిగిలిన స్థలాన్ని స్థలంలో బస్టాండ్ ఏర్పాటుచేశారు. ఈ యొక్క బస్టాండ్‌కి గ్రామపంచాయతీ అనుమతి రైతు కమిటీ అనుమతి కూడా లేదు. కాబట్టి ఎప్పటిలాగే పాత బస్టాండ్ లోనే బస్సులు ఆపాలని అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా బస్సు డ్రైవర్ గాని కండక్టర్ గాని విషయం చెప్పి పాత బస్టాండ్ లోని బస్సులు ఆపించగలరని. వనపర్తి డిపో మేనేజర్ తో మాట్లాడి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ యువజన సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు, ఎత్తం మహేష్, చందు, ఎత్తం విష్ణు, పల్లవి, రాజేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ


తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ పోలీసు అధికారులు

**ఖిల్లా గణపురం. జూలై 28, ప్రభాతవార్త;** మండల కేంద్రంలోని అన్ని ఎరువుల దుకాణాలతో పాటు రైతు ఆగ్రో ఎరువులకేంద్రాలను స్థానిక వ్యవసాయ అధికారి మల్లయ్య తో పాటు ఎస్సై పి నరేష్ కలిసి ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాలలో ఎరువులతో పాటు అన్ని రకాల విత్తనాలు పిచికారి చేసే మందులు సూచిక బోర్డుపై రాసి ఉంచాలని దుకాణదారులకు తెలియజేశారు. అడుగుపిండి యూరియాలను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని షాపులలో నమోదు పట్టికపై ఉన్న డీపీ యూరియా విత్తనాలను తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని వారికి సూచించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆయా క్లస్టర్ పరిధిలోని విస్తరణ అధికారులు వారు అందుబాటులో లేకపోతే తనలో స్వయంగా కలవాలని ఏవో మల్లయ్య తెలియజేశారు.

## ఇంటర్ మిగులు సీట్ల భర్తీకి ఆహ్వానం

**దామరగిద్ద, జూలై 28 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 2025,26 సంవత్సరానికి గాను సీఈసీ, ఎంపీ హెచ్ డబ్ల్యు చదవడానికి ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి టి.స్వాతి తెలిపారు.

## యూరియా సరఫరా కోసం పర్యవేక్షణ కమిటీలు


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి

**వీపనగండ్ల, జులై 28, ప్రభాతవార్త;** మండలంలో యూరియా సరఫరా కోసం పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా అగ్రికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ ఆఫీసర్ పోలీస్ ఆఫీసర్స్ ఉంటారని ఆయన తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి ఎరువులను పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే సోమవారం నాడు మండలంలోని ఫర్టిలైజర్ షాప్స్ లను తనిఖీ చేయడం జరిగింది. స్టాక్ రికార్డులను, యూరియా కి సంబంధించిన బోర్డులను షాప్ ముందర భాగంలో అతికించమని చెప్పడం జరిగింది. డీలర్లకు రైతులకు సంబంధించిన వాళ్లు కొనుగోలు చేసిన ఫర్టిలైజర్ బిల్లులను కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. అదేవిధంగా రైతులకు కూడా బిల్లులు తీసుకునే బాధ్యత మీ కూడా ఉంది అని చెప్పడం జరిగింది. యూరియా కొరత మండలంలో ఏమీ లేదు అని తెలిపారు. రైతులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు అని అన్నారు. తనిఖీలు భాగంగా ఏవో డాకేశ్వర్ గౌడు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి కానిస్టేబుల్, అరవిందు పాల్గొనడం జరిగింది.

# మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

- యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్‌లు కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లాలో ఎవరైనా రైతులు గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్


సమావేశంలో పాల్గొన్న అధికారులు

**వనపర్తి, జూలై 28 ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేస్తూ మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం పై వార్తలు విన వస్తున్నాయని, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా లైన్ డిపార్ట్మెంట్‌లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తద్వారా వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యమని చెప్పారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసు, ఎక్సైజ్, ఔషధ తనిఖీ, విద్య, వైద్యశాఖలు, అటవీ శాఖ, వ్యవసాయ, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో పని చేసి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసి మాదక ద్రవ్యాల రవాణాకు ఆస్కారం లేకుండా అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యాలయాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలోని కిరాణం, పాన్ డబ్బా, ఇతర షాపుల పై నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని పోలీస్, ఆబ్కారీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా రైతులు గంజాయి సాగును చేస్తే కఠిన చర్యలు తప్పవని, వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గంజాయి సాగు చేసే రైతులపై చట్ట పరంగా కేసులు పెట్టడమే కాకుండా అలాంటి రైతులకు ప్రభుత్వం నుండి అందే ప్రయోజనాలు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. మెడికల్ దుకాణాలలో వైద్యుల ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడానికి వీలు లేదని, అలా అమ్మితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్ఎంపి డాక్టర్లు తాహతుకు మించి వైద్యం చేస్తున్నారని, అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు. యువత మత్తు పదార్థాల బారిన పడితే జరిగే దుష్పరిణామాల పై విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా గంజాయి వినియోగం లేదా విక్రయం వంటి అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డిఎస్పి బుచ్చయ్య మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన దిశగా తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సంబంధిత ఎన్ కార్డ్ వాట్సాప్ గ్రూపులో తెలియజేయాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా నిఘా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి జిల్లాకు రవాణా జరగకుండా అన్ని చెక్‌పోస్టులపై నిఘా పెంచాలన్నారు. డిఎస్పీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 6 గంజాయి కేసులు నమోదయ్యాయని, 2023 నుంచి ఇప్పటి వరకు 23 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా గంజాయి నిర్మూలన కోసం జిల్లాలో 63 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలియజేశారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి ఇంచార్జి అరవింద్ కుమార్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డ్రగ్ ఇన్స్పెక్టర్ రష్మీ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


కరపత్రం విడుదల చేస్తున్న టియుసిఐ నాయకులు, కేజీబీవీ సిబ్బంది

**అమరచింత జూలై 28, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని టియుసిఐ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు, సి. రాజు డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డి పల్లె శివారు లో ఉన్న కేజీబీవీ విద్యాలయం దగ్గర ఈ నెల వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆయన అన్నారు. అనేక ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కేజీబీవీలో కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని అలాగే పని భారం పెరగడం వల్ల కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆయన అన్నారు. కేజీబీవీ లో పనిచేస్తున్న కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు నెలకు 9000 పెన్షన్ ఇవ్వాలని ప్రమాద బీమా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఈ 31న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు జిల్లాలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు భారీగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు సామెల్, కేజీబీవీ వర్కర్స్ అనురాధ, శోభ, నందిని, చంద్రకళ, అంజనమ్మ, తాహేర, విమల, హబీబా తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి పలు శాఖల అధికారులు డుమ్మా


ప్రజావాణికి డుమ్మా కొట్టిన అధికారులు

**నవాబుపేట, జూలై 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మా కొడుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లతో పాటు మండల రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజల విజ్ఞప్తులను స్వీకరిస్తారు. అయితే మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో మాత్రం అధికారుల అలసత్వంతో నిర్లక్ష్యంతో ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టడంతో ఈ కార్యక్రమం అభాసు పాలవుతున్నది. నవాబుపేట మండల కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం చాలా శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఉదయం 10.50 గంటలు దాటినప్పటికీ చాలా శాఖల అధికారులు కూడా రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నాలుగైదు శాఖల అధికారుల సమక్షంలో నలుగురు అర్జీదారులు సమస్యల కోసం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడితే పలు శాఖలకు సంబంధించిన అర్జీలను ఎవరికి ఇవ్వాలని అడుగుతున్నారు. అధికారులు ప్రతి సోమవారం ప్రజావాణిలో పాల్గొనాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి, ఏపీ ఎంజీవరత్నం, అగ్రికల్చర్ ఆఫీసర్ కృష్ణ, కిషోర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే ఇవ్వాలి

**సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు**



ఉప్పునుంతల హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు సభ్యత్వాన్ని అందజేస్తున్న పిఆర్టియు నాయకులు

**ఉప్పునుంతల, జూలై 28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 5 డిఎలను వెంటనే ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని పి ఆర్టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.బిచ్య నాయక్, జిల్లా మాజీ అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మేడిపూరి మల్లికార్జున్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ కేజీ బీవీ ఉపాధ్యాయులకు టైం స్కేలు ఇవ్వాలని, 51 శాతం పి ఆర్ సి ని మెరుగైన ట్రీట్మెంట్‌తో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 317 జీవోలో ఇతర జిల్లాల నుంచి వచ్చినటు వంటి ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌టియు టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు సభావత్ బిచ్య నాయక్, జిల్లా మాజీ అధ్యక్షులు సూర్య శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మేడిపూరి మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి అమీర్, భాష, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతో ప్రారంభించే ప్రతి ప్రారంభోత్సవంలో ఎంపి ఉండాలి

**బీజేపి మండల అధ్యక్షుడు అజిత్ సింహారెడ్డి**



**నర్వ, జూలై 28 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వము నిధులతో నిర్మించే ప్రతి పనికి, ప్రతి ప్రారంభోత్సవానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికే అరుణను ఆహ్వానించి కార్యక్రమంలో పాల్గొనే విధంగా అధికారులు చూడాలని బీజేపీ నర్వ మండల అధ్యక్షుడు టి అజిత్ సింహ రెడ్డి అన్నాడు. ఎన్నో ఏళ్లుగా నర్వ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో వున్న విషయాన్ని గుర్తించిన డీకే అరుణ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆస్పిరేషనల్ మండలంగా ప్రకటింప చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. అదేవిదంగా అడిగిన వెంటనే నర్వ మండలంలోని యాంకి, నాగిరెడ్డి పల్లి గ్రామాలకు 40 లక్షలఈజీఎస్ పథకం నిధులతో గ్రామపంచాయతీ భవనాలను, రూ.24 లక్షల నిధులతో నర్వ మండల కేంద్రంతో పాటు పాతర్ చేడ్ గ్రామాలకు అంగన్వాడీ భవనాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. యాంకి గ్రామం నాగిరెడ్డిపల్లి గ్రామానికి రూ.20 లక్షల చొప్పున 2 గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయించిన అరుణకు ఏమాత్రం ముందస్తు సమాచారం ఇవ్వకుండా, కొంత మంది నాయకులు స్థలాలు పరిశీలన చేయడం, మా నాయకుడే తెచ్చాడని ముళ్లపొదలను తొలగించడం, దీనికి అధికారులు సహకారం అందించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎంపి లేకుండా ఇలాంటివి చేయడం సరైనది కాదన్నారు. పార్లమెంట్ సమావేశాలలో ఎంపి ఉంటే గ్రామాలలో శంకుస్థాపనలను చేస్తామనడం ఎంతవరకు సబబని అధికారులనను ప్రశ్నించారు. అలాగే కేంద్రం నిధులతో ఏ పనిని ప్రారంభించినా శిలాఫలకం పైన మొదటగా ఎంపీ అరుణ పేరు వుండే విధంగా చూసుకోవాల్సిందిగా అధికారులని కోరుతున్నామన్నారు. ఈజిఎస్ నిధులతో నిర్మించే అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల భూమి పూజకు డీకే అరుణ చేతులమీదుగా ఇతర ప్రజా ప్రతి నిధులు, నాయకులతో కలిసి భూమి పూజను చేసే విధంగా అధికారులు చూసుకోవాలన్నారు. ఎంపీకి సమాచారం ఇవ్వకుండా, ఎంపి లేకుండా శంకుస్థాపన చేస్తే తర్వాత జరిగే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**ఉప్పునుంతల, జూలై 28 ప్రభాతవార్త :** డా.మంద జంగిరెడ్డి 31 వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్ర మంలో వైద్య అధికారులు డా. స్వప్న, డా. శివ లీల, ఫార్మసిస్ట్ కుమార చారి, వైద్య సిబ్బంది ఉపతి, నిర్మల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు మంజూరు : తహసీల్దార్ ఎల్లన్న

**చిన్న చింతకుంట, జూలై 28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలానికి కొత్త రేషన్ కార్డులు వచ్చాయని తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు. సోమవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ మండలానికి 571 నూతన రేషన్ కార్డులు మం జూరయ్యాయని, వీటిలో 388 కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారు లకు మూడు నెలల రేషన్ బియ్యాన్ని కూడా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మిగతా 183 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు త్వరలో పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. 1993 రేషన్ కార్డులలో కొత్త పేర్లను చేర్చడం జరిగిందని వీరికి రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, జూలై 28 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామానికి చెందిన ఆవుల నరేష్ తండ్రి ఆవుల నాగశేషయ్యకి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం రూ. 1,50,000 విలువగల ఎల్‌వోసినీ అందజేశారు. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు తమ ఆర్థిక స్తోమత లేదని తమకు ప్రభుత్వపరమైన ఎల్ఓసినీ మంజూరు చేయించాలని బాధితులు ఎమ్మెల్యేని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరఫున రూ.1,50,000 విలువ గల ఎల్ఓసి మంజూరు చేయించారు. సోమవారం హైదరాబాదులోని మాదాపూర్‌లో గల తన కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వివాహిత అదృశ్యం కేసు నమోదు


బాలమని (ఫైల్)

**ఆత్మకూర్, జూలై28, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన వివాహిత బాల మని అదృశ్యమైనట్లుగా భర్త బొజ్జ అశోక్ సోమవారం రోజు ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు అదృశ్యమైన మహిళ మక్తల్ కేంద్రంలోని నీటిపారుదల శాఖలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ ఈనెల 24వ తే దీన ఆత్మకూరులోని బీసీ కాలనీ లోగల ఇంటి నుండి బజారుకు వెళ్లి వస్తానంటూ బయటకు వెళ్లి ఇప్పటివరకు కనిపించడం లేద ని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడచిన నాలుగు రోజు లుగా తమ సమీప బంధువులకు పలువురి సహకారంతో ఆచూకీ కోసం ప్రయత్నించగా ఎంతకు ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా బాధితుడు తెలిపారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లుగా ఆత్మకూరు ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు.

## ప్రజావాణికి 69 దరఖాస్తులు


ప్రజావాణిలో ఫిర్యాదులు ఇస్తున్న బాధితులు

**గద్వాల టౌన్, జూలై 28, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 69 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పిడిఎస్‌యు నాయకుల వినతి

**నారాయణపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాత బిల్డింగ్‌ను కూల్చి, నూతన బిల్డింగ్ నిర్మాణం చేసి విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో మూత్ర శాలలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ సోమవారం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్‌తో బాటు పలువురు ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేతో మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొనసాగుతున్నది. ఆ బిల్డింగ్ పాతది కావడంతో కొన్ని క్లాస్ రూమ్స్ పెచ్చులు ఊడిపోవడంతో, నూతనంగా గత మూడు సంవత్సరాల కింద కొత్తగా కొన్ని క్లాస్ రూములను నిర్మాణం చేశారు. కానీ ఇప్పటికి కొన్ని క్లాసులు ఆ పాత బిల్డింగ్ లోనే కొనసాగుతున్నాయి. ఈ పాత భవనాన్ని పడగొట్టాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు మరియు జిల్లా కలెక్టర్ కు రాతపూర్వకంగా వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి వెంటనే పనులు ప్రారంభించాలని ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పిడిఎస్‌యు నాయకులు వెంకటేష్, మహేష్, సురేష్ తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## మహిళలకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించిన జనని హాస్పిటల్

**పెబ్బేరు, జూలై 25 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో గ్రామీణ బ్యాంకర్ల వస్తాయి కుల అభివృద్ధి సంస్థ బై రెడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన జర్దోసి మగ్గం వర్క్ నేర్చుకునే 90 మంది మహిళలకు సోమవారం రోజు స్థానిక జనని హాస్పిటల్ ఆధ్వర్యంలో డా. జయ చంద్ర రెడ్డి మహిళలకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వారికి అవసరం ఉన్న టెస్టులు మెడిసిన్ ఉచితంగా అందజేశా రు. అలాగే అవసరం ఉన్నవారికి ఈసీజీ స్కాన్ చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డా. జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఉంచుకోవాలని ప్రతిరోజు స్వచ్ఛమైన ఆరోగ్యం తీసుకోవాలని మహిళలు ఆరోగ్యం విషయంలో కొంతమంది భయపడి డాక్టర్లకు సమస్యలు చెప్పలేకపోతారని మొహమాటం అవసరం లేకుండా ఆరోగ్య విషయంలో డాక్టర్‌కు ఉన్నది చెప్తే దానికి సరిపడా ట్రీట్మెంట్ మెడిసిన్ ఇవ్వగలుగుతామని తెలియజేశారు. అలాగే పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలే పిల్లల ఆరోగ్యానికి మంచిదని బయటి పాలు, ఫుడ్ తినిపించరాదని మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. జయచంద్ర రెడ్డి, డా. శిరీష, జర్దోసి మగ్గం నిర్వాహకులు కోఆర్డినేటర్ బి సత్తయ్య, ట్రైనర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.


బిపిని చెక్ చేస్తున్న జనని హాస్పిటల్ బృందం

## ఎమ్మెల్యే చేతుల మీదుగా నేడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**నారాయణపేట టౌన్, జులై 28 ప్రభాతవార్త :** రేషన్ కార్డులు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న కొత్త రేషన్ కార్డులను మంగళవారం ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపేట ఎండి సలీం సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 9:30గంటలకు స్థానిక ఎస్ ఆర్ గార్డెన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు వాకిటి. శ్రీహరి హాజరు కానున్నారన్నారు. అదేవిధంగా మంత్రి గా నియామకం మొట్టమొదటి సారిగా జిల్లాకు విచ్చేయుచున్న మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## ఎంపిడిఓకు వినతి పత్రం అందజేత

**నర్వ, జూలై 28 ప్రభాతవార్త :** కేంద్రం నిధుల ద్వారా చేపట్టబోయే పనులలో ఉండే శిలాఫలకం పైన మొదటి పేరు ఎంపీ అరుణమ్మ పేరు ఉండాలని కోరుతూ సోమవారం బీజేపీ నర్వ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపిడిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేయడం జరిగిందని బీజేపీ నర్వ ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ తెలిపారు. నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రారంభించబోయే పనుకు ఎంపీని ఆహ్వానించి ఆమె సమక్షంలో పనులు ప్రారంభించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఎంపికి సమాచారం ఇవ్వకుండా, ఎంపి లేకుండా పనులు ప్రారంభించినచో అడ్డుకుంటామన్నారు. దానికి పూర్తి బాధ్యత నర్వ మండల అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి పల్లి బూత్ అధ్యక్షులు వెంకటేష్, లంకాల్ గ్రామ బూత్ అధ్యక్షులు అయ్యప్ప స్వామి, సీనియర్ నాయకులు బాలస్వామి, పంమేష్, విజయ్, కురుమూర్తి సాయిలు తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా బందీగి సురేఖ

**నారాయణపేట ప్రతినిధి, జూలై 28 ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షురాలిగా బందిగి సురేఖ రాంబాబు ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మధ్యనే విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు డా. రాంబాబు ఆకస్మిక మరణం చెందిన విషయం తెలిసినదే. ఈయన మరణం తర్వాత కూడా డా. రాంబాబు సతీమణి సురేఖ విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. డా. రాంబాబు సైతం సుమారు నాలుగు నెలల పాటు చురుకుగా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను నిర్వహించి జిల్లాలో మంచి పేరును తెచ్చుకున్నారు. ఈ మేరకు ఆయన స్థానంలో డా. రాంబాబు సతీమణి సురేఖ రాంబాబును జిల్లా అధ్యక్షురాలిగా ప్రకటిస్తూ యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర ప్రాంత విశ్వహిందూ పరిషత్ సమావేశంలో పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. తన భర్త ఆశయ సాధన కోసం కృషి చేస్తానని నారాయణపేట జిల్లాలో విశ్వహిందూ పరిషత్ ఉన్నతికి హిందూ ధర్మరక్షణ కోసం పాటుపడతానని ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు తెలిపారు.


బందీగి సురేఖ

## 31న జరిగే ధర్నాలు జయప్రదం చేయండి

**ఆత్మకూర్ జూలై28, ప్రభాతవార్త;** ఈనెల 31న టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో జరిగే మహాధర్నాలను జయప్రదం చేయాలని పియుసిఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి హేమలత పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మధ్యాహ్న భోజన వర్కర్స్ తో కలిసి 31న జరిగే ధర్నా కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా అసంఘటిత రంగ కార్మికులకు ప్రతినెల 26 వేల రూపాయల చొప్పున కనీస వేతనం చెల్లించేందుకు కార్మిక శాఖ చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రతి కార్మికుడికి రిటైర్మెంట్ తర్వాత 9000 రూపాయల పెన్షన్ చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేయాలని ఇందుకోసం సమగ్ర వేతన చట్టాన్ని రూపొందించి కార్మికుల సామాజిక భద్రత కోసం చట్టాన్ని రూపొందించాలని వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోర్డను తక్షణమే రద్దు చేసేందుకు దేశవ్యాప్తంగా టి యు సి ఐ చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు కార్మికుల సంపూర్ణ మద్దతు ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

# బలవంతపు భూ సేకరణ ఆపండి

**భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి.. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం**

**నారాయణపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ చేస్తున్న ప్రభుత్వం రైతుల చేత బలవంతంగా ప్రలోభాలతో మోసంతో భూ సేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయమైన పరిహారం అంది ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ నుంచి భూ నిర్వాసితులు పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరారు. శాసన్ పల్లి రోడ్డులో పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఆర్డిఓ రామ్ చందర్ రైతులను బెదిరించడం సరైనది కాదని అన్నారు. బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా బేసిక్ ధరను నిర్ణయించి 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనుక బేసిక్ ధర నిర్ణయించాలి అంటే కమిషన్ వేయాలన్నారు. ప్రాజెక్టు పరిధిలో భూమిని కోల్పోతున్న దాదాపు 20 గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అన్యాయంగా ప్రభుత్వం సేకరించవద్దని తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రైతులకు న్యాయమైన పరిహారం అందేదాకా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. రైతులను ప్రలోభపరిచి మోసగించో కొద్దిమంది భూ నిర్వాసితుల చేతిలో చెక్కులు పెట్టి ఇక మేము ఇస్తున్నమంటూ ఆర్భాటాలు చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట జిల్లాకు ప్రాజెక్టు తప్పనిసరి అవసరమని మన ప్రాంతానికి నీళ్ల అవసరమని అదే సమయంలో భూనిర్వాసితులకు కూడా సరైన న్యాయం చెల్లించాలని కోరుతున్నామని తెలిపారు. 14 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి మద్దతుగా వచ్చిన పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మద్దతు తెలియజేసి మాట్లాడారు. కలెక్టర్ ధర్నా దగ్గరకు రావాలని లేదంటే కలెక్టరేట్‌కు తామే వెళ్తామని రైతులు పెద్దపెట్టున నినాదాలు చేయడంతో రాస్తారోఖో దగ్గరకు అదనపు కలెక్టర్ సచిన్ గంగ్వార్‌కు వినతి పత్రం అందజేశారు. న్యాయమైనా పరిహారం అందివ్వాలని కోరారు. స్పందించిన ఆయన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాహితుల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపాల్, రైతు సంఘం నాయకులు అంజలి గౌడ్‌తో పాటు రైతులు తదితరులు ఉన్నారు.


రాస్తారోకో నిర్వహిస్తున్న భూనిర్వాసితులు


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

## స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**నారాయణ పేట, జూలై 28 ప్రభాతవార్త :** టిపిసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచన మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సివిఆర్ భవన్ డిసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి చెందినపుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని భావించి పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేసి ముడు అంచెల విధానాన్ని ప్రవేశ పెట్టిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాన్ని అందరం ముందుకు తీసుకెళ్లాలని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కో ఆర్డినేటర్ కిరణ్ మూగభసవా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా జాతీయ కో ఆర్డినేటర్ కిరణ్ మూగబసవ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు స్వయం పరిపాలన కల్పించి గ్రామాలను అభివృద్ధి చెందే విధంగా నాటి ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషి వల్లనే నేడు గ్రామాలు అభివృద్ధి బాటలో ఉన్నాయన్నారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ను అనుసరించే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం యస్సి వర్గీకరణ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు, బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికయ్యే ప్రజాప్రతినిధులు గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ నుండి పోటీ చేసే ప్రతి ఒక్కరికి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి మండలం నుండి ఇద్దరిని ఎంపిక చేసి త్వరలో సర్వోదయ సంకల్ప శిబిరం నిర్వహించి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, అర్జీపిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా కో ఆర్డినేటర్ మహేష్, వివిధ మండలాల అధ్యక్షులు సుధాకర్, వీరన్న, బాల్ రెడ్డి, ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ్, గొల్ల కృష్ణయ్య ,పిఏసిఎస్ చైర్మన్ ఈదప్ప, బోయ శరణప్ప, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, మల్లేష్, యూసుఫ్ తాజ్, పల్ల అనిల్, కుర్వ మనోజ్,వెంకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జాతీయ కో ఆర్డినేటర్ కిరణ్ మూగబసవ

## భూనిర్వాసితులకు ఎకరాకు కోటి రూపాయలు ఇచ్చిన తక్కువే

**పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి**

**నారాయణపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందించాలని, భూములు కోల్పోయిన రైతులకు మెరుగైన జీవితం ఉండాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి అన్నారు. సోమవారం నారాయణపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎకరానికి రూ. 14 లక్షలు ఆమోద యోగ్యం కాదనీ ప్రభుత్వము దయతో కాదు రైతుకు రావాల్సింది చట్టం ప్రకారం చెల్లించాలన్నారు. భూమి కోల్పోయిన రైతులకు కోటి రూపాయలు ఇచ్చిన తక్కువే అన్నారు. జిఓ నెం 69తో జిల్లాను పోరాడి సాధించు కోవడం జరిగిందన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు పాలకులు చిత్తశుద్ధితో న్యాయం చేయాలన్నారు. రైతులు సంతోషంతో సంతకాలు పెట్టాలి కానీ పాలకులు కల్పిస్తున్న పరిస్థితి వలన దు:ఖంతో భయంతో కన్నీళ్లతో రైతుల చేత సంతకాలు పెట్టించుకోవడం బాధకరమని విషయం గుర్తేరగాలన్నారు. ఇచ్చే పరిహారంతో భూమికి భూమి కొనుకునే ధైర్యం రైతుకు కల్గినపుడు మాత్రమే ప్రాజెక్ట్ కు భూములు సంతోషంగా ఇస్తారన్నారు. వెనుకబాటుకు గురైన నారాయణపేట ప్రాంతానికి నీరు అవసరం ప్రాజెక్టు అవసరం ప్రాజెక్టుకు భూమిని ఇస్తున్న రైతుకు కూడా సంతోష పరచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా న్యాయమైన పరిహారం అందించాలన్నారు. పథకంలో చాలామంది రైతులు ఉన్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చి వారిని సంతృప్తిపరిచి తర్వాత భూములు సేకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాములు, సుదర్శన్, రైతులు గోపాల్ రెడ్డి, తరుణ్ రెడ్డి, రవితోపాటు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

## నర్వ మండలంలో రూ.18 కోట్ల పనులకు శంకుస్థాపనలు

**నర్వ, జూలై 28 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మంగళవారం నర్వ మండలంలో పర్యటించనున్నారు. నర్వ మండల కేంద్రంతో పాటు పాతర్ చేడ్, నాగిరెడ్డి పల్లి, జక్కన్న పల్లి, యాంకి తదితర గ్రామాల్లో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 9:00 గం.లకు పాతర్చేడ్, జక్కన్న పల్లి,10 గంటలకు యాంకి,11:00 గంటలకు నాగిరెడ్డిపల్లి,12:00 గంటలకు నర్వ మండల కేంద్రంలో మధ్యాహ్నం 2:00 గం.ల వరకు జక్కన్నపల్లిలో జరిగే కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నారు. నర్వ మండల కేంద్రం నుండి జక్కన్న పల్లి గ్రామం వరకు 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు 2 కోట్ల 90 లక్షలు, నర్వ మండల కేంద్రం నుండి మధ్యాహ్నం లంకాల, రాంపూర్ గేట్ వరకు 7.కిమీ,4 కోట్ల 55 లక్షల రూపాయలు, పాతర్చేడ్, నర్వలో అంగన్వాడీ బిల్డింగ్ ల కొరకై 24 లక్షల రూపాయలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి ఒక కోటి రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్ల శంకుస్థాపన, యాంకి, నాగిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాలకు రూ.40 లక్షలతో చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. మధ్యాహ్నం 2:00 గం.లకు నర్వ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ పక్కన పబ్లిక్ మీటింగ్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు, తెల్ల రేషన్ కార్డులను పంపిణి చేయనున్నారు. నర్వ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ పిలుపునిచ్చారు.

## 30 ఏళ్లయినా రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రాదు

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. గాంధీభవన్‌లోని ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం**

**దేవరకద్ర, జూలై 28 ప్రభాతవార్త:** మూడేళ్ల తర్వాత కాదు, 30ఏళ్లయినా రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రాదు అని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి అన్నారు. సోమవారం హైద రాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన ప్రజా ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో నిర్వహించే ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలు తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో జిఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మాండంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేపట్టామన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో మొదటి విడతల 3625 ఇండ్లను మంజూరు చేశాం, 2100 ఇండ్ల బేస్మెంట్లు పూర్తయ్యాయి. లబ్ధిదారులు సంతోషంగా ఇల్లు కట్టుకుం టున్నారన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు బీఆర్ఎస్ ఒక రేషన్ కార్డు ఇవ్వలే, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొత్తగా ఐదు లక్షల 60 వేల కొత్త రేషన్ కార్డు ఇస్తున్నాం. 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్‌పై సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి, తట్టుకోలేక మతిభ్ర మించి పిచ్చికుక్కలాగా కేటీఆర్ ప్రవర్తిసు_న్నాడు.

గత నిరంకుశ ప్రభుత్వాన్ని పడగొట్టి ప్రజా పాలన తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రేవంత్ రెడ్డి పేరు ఎత్తనిదే పూట గడవద న్నట్టు బూతులు, అబద్దాలతో బావ, బామ్మర్దులు రెచ్చిపోతున్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీ పరిస్థితి ఏంటో చూసు కోండి. గతంలో ఐఏఎస్ అధికారులను మీ కాళ్ళ దగ్గర కూర్చోబెట్టు కుని నిరంకుశంగా పాలించిన ప్రభుత్వం మీది. ప్రజా పాలనలో అధికారులను గౌర విస్తూ వారి సలహాలు సూచనలు తీసు కుంటూ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. అధికారుల సలహాలు పాటించకుండా నీ అయ్యా సొంత తెలివితో కాలేశ్వరం కట్టడం వల్లే కూలిపోయింది. రేవంత్ రెడ్డి దమ్మున్న మొగోడే కాబట్టి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు. స్థానిక సంస్థ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవబోతున్నాం అని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్ రెడ్డి అన్నారు.


గాంధీభవన్‌లో ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**- అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**


ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జూలై 28 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్ అందజేత

**ఊట్కూర్, జూలై 28 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన బండమినిగేరి వాసి అన్వర్ పాషా, కూతురు హర్ష బేగం, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు, ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వారికి రూ.2,15,000ల ఎల్ఓసి చెక్కును అందించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డా: వాకిటి శ్రీహరి చేతుల మీదుగా చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డి.విఘ్నేశ్వర్ రెడ్డి ఇప్పించడం జరిగినది.

## ఏక్ పెడ్ మాకే నామ్



విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న దృశ్యం

**ఊట్కూర్, జూలై 28 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో శక్తి ఫౌండేషన్ స్థాపకుడు శివప్రసాద్, మేరా యువ భారత్ (నా యువ భారతదేశం) అని బ్యానర్‌తో ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో చెట్లు నాటించి తల్లి పేరుతో ప్రతి ఒక్కరు చెట్లు నాటాలి ఏక్ పెడ్ మాకే నామ్ అనే నినాదంతో ముందుకు వెళ్లాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, శక్తి ఫౌండేషన్ స్థాపకుడు శివప్రసాద్, బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు కొక్కు గౌతమ్, నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే లయన్స్ క్లబ్ ధ్యేయం

**క్లబ్ అధ్యక్షుడు కోన వెంకటేష్**

**నారాయణపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** కార్మికుల సంక్షేమమే వైన్స్ క్లబ్ ధ్యేయమని లైన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట పట్టణ శాఖ లయన్ కృపాకర్ రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం పేట బస్ డిపోలో పనిచేస్తున్న కండక్టర్లు, డ్రైవర్లకు ఉచిత మధుమేహ నిర్ధారణ క్యాంపును స్థానిక నిర్మల్ డయాగ్నస్టిక్స్ సెంటర్ సహకారంతో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యజీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఉన్నటువంటి వారికి సేవ చేసే భాగ్యం కల్పించినందుకు స్థానిక డిపో సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కోన వెంకటేష్, సెక్రటరీ మహేష్ గౌడ్, సీనియర్ లైన్ మెంబర్లు గందె రవికాంత్ , మధుసూదన్ రెడ్డి, రామాంజనేయులు అరకంచి రవికుమార్ పాల్గొన్నారు.

## డిఆర్‌డిఓకు వినతి పత్రం అందజేసిన ఉపాధి హామీ సిబ్బంది

**నారాయణపేట టౌన్, జూలై 28 ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలపై ఉపాధి హామీ సిబ్బంది నిరసన కార్యక్రమాల సంబంధించిన వినతి పత్రాన్ని సోమవారం డిఆర్‌డిఓ అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓతో పలువురు మాట్లాడుతూ నాలుగు నెలలకు సంబంధించిన వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. వేతనాలు సకాలంలో రాణి కారణంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఉపాధి హామీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, సాంకేతిక సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్, సర్ఫరాజ్, రఘు, రవినాయక్, వినయ్ కుమార్, హర్షవర్ధన్, కిషోర్ తో బాటు తదితరులు ఉన్నారు.

